క్లుప్తంగా

వాసుబాబుకు అభినందనలు



వాసుబాబును కలిసిన ఏలూరు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ జయప్రకాష్

ఉంగుటూరు: ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాలవాసుబాబును రాష్ట్ర పార్టీ సలహా కమిటీ సభ్యుడుగా పదవి రావడం పట్ల ఏలూరు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి మామిడిపల్లి జయప్రకాష్ వాసుబాబును కలిసి అభినందించారు. సోమవారం ఉంగుటూరు మండలం కైకరం పర్యటనలో ఉన్న వాసుబాబును జయప్రకాష్ కలిసి శాలువా కప్పిసత్కరించి అభినందించారు. ఆయనతోపాటు పలువురు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో కోలాటం



కోలాటమాడుతున్న భక్తులు

దెందులూరు: ఉప్పుగూడెం కోదండ రామాలయంలో భక్తులు కోలాటం ప్రదర్శన చేశారు. కోదండ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారామ లక్ష్మణుల విగ్రహాల ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా కోలాటం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు కోలాటం ప్రదర్శన చేసిన భక్తులను అభినందించారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



గుండుగొలను అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

భీమడోలు: గుండుగొలనులోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారిని విశేషంగా ముస్తాబు చేశారు. పూజారి లంకా శివకుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు చీమల చిన్నారావు, ముత్యాల నరసింహారావు, భక్తులు పాల్గొన్నారు.

పుచ్చకాయ విత్తనాలు కొంపముంచాయి

దెందులూరు: పుచ్చకాయ విత్తనాలు తనకు తీవ్ర నష్టం కలుగజేశాయని చల్ల చింతలపూడి గ్రామ బాధిత రైతు బొప్పన శ్రీను కన్నీటి పర్యంతమయ్యారు. సోమవారం చల్ల చింతలపూడిలో తాను సాగు చేస్తున్న పుచ్చ తోటలో విలేకరులతో మాట్లాడారు. స్థానికంగా ఉన్న షాపు వద్ద ప్రైవేట్ సంస్థకు చెందిన పుచ్చకాయ విత్తనాలు రెండున్నర ఎకరాలకు రూ.22 వేలు ఇచ్చి కొన్నట్లు తెలిపారు. పుచ్చ సాగు నిమిత్తం తాను డ్రిప్పు మల్చింగ్ నిమిత్తం రూ. 55 వేలు పెట్టుబడి పెట్టానన్నారు. పుచ్చ విత్తనాలు 40 శాతమే రావటంతో ఆందోళన చెంది తాను విత్తనాలు ఇచ్చిన వ్యక్తికి ఫోన్ చేసి 45 శాతం వచ్చాయి మొలకలు రాలేదు వెంటనే రావాలని కోరానన్నారు. మేము చాలా చోట్ల ఇచ్చాము వస్తాయి కంగారు పడకూ అంటూ 20 రోజులు గడిపేసి ఇప్పుడు గట్టిగా నిలదీస్తే మేము చేసేదేమీ లేదు, నీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకోమని అన్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి ఆధారాలు ఫోటోలు రసీదులతో ఫిర్యాదు అందజేశానని రైతు బొప్పన శ్రీను తెలిపారు.

వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవాలు



స్వామివారి సేవల్లో పాల్గొన్న భక్తులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక కొత్తపేట శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి, జానకి, రామాంజనేయ, గౌరీ శంకర, సాయి మందిరం తొమ్మిదవ వార్షికోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళ భక్త బృందం వారిచే ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 16న భారీ అన్న సమారాధన ఉంటుందని, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

అంబేడ్కర్ సేవలు మరువలేనివి



గణపవరం: అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వాసుబాబు



దెందులూరు: నాగులదేవునిపాడులో అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



భీమడోలు: ఆర్జావారిగూడెంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మెండెం సంతోష్‌కుమార్, సర్పంచ్, జెడ్పీటీసీ తదితరులు

దెందులూరు: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని ఇన్కమ్ టాక్స్ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ జ్యోతి అన్నారు. గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ అధ్యక్షతన పోతునూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అంబరాన్ని అంటేలా సంబరాలు నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి జోహార్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇందిరా గంట రాజశేఖర్ జీవన్ కుమార్, గ్రామ పెద్దలు ఉద్యోగులు ఉత్సవ కమిటీ పాల్గొన్నారు. సమావేశ అనంతరం గ్రామంలో వందలాది మోటార్ సైకిల్ తో భారీ ర్యాలీ నిర్వహించారు.

కొవ్వలిలో..

కొవ్వలి అంబేద్కర్ పార్కులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు విద్యార్థి ఉద్యోగ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత గ్రామ సర్పంచ్ ఇంటేటి మధులత గంగాధర్, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటి సుధాకర్, వార్డు మెంబర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. వందలాదిమంది మోటార్ బైక్‌లతో గ్రామంలో కనివిని యెరుగని రీతిలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం మహా అన్న సమారాధన జరిగింది.

మేదిన రావుపాలెంలో..

మేదినరావుపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎం దుర్గా కుమారి రాజు ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ మాజీ సర్పంచ్ సుబ్బారావుతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వార్డు మెంబర్లు గ్రామస్తులు మహిళలు యువత చిన్నారులు వేడుకల్లో పాల్గొన్నారు.

అలుగుల గూడెంలో..

అలుగుల గూడెం గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అలుగులగూడెం గ్రామానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన గ్రామ ముద్దుబిడ్డ తొలి సివిల్ సర్వీస్ అధికారి డాక్టర్ కై లే ఆశయ్యను గ్రామస్తులు యువత అభినందించారు.

చల్లచింతలపూడిలో..

చల్లచింతలపూడి గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎంపీటీసీ సింహాద్రి శ్రీమన్నారాయణ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వేమన నాగరాజు యువత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఎంపీటీసీ శ్రీమన్నారాయణ, నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామస్తులు మహిళలు యువత చిన్నారులు పాల్గొన్నారు. జోగన్నపాలెం, మసీదుపాడు, వీరభద్రపురం, కొమరేపల్లి, సీతంపేట, దెందులూరు, సానిగూడెం, గంగన్నగూడెం గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అందరి ఆత్మ బంధువు బీఆర్ అంబేద్కర్

భీమడోలు: అందరి ఆత్మబంధువు బీఆర్ అంబేద్కర్ అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మెండెం సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని ఆర్జావారిగూడెం, అరుంధతీ కాలనీ, సంతమార్కెట్, చినలింగంపాడు, పెదలింగంపాడు, నరెడ్లగూడెం గ్రామాల్లో నవసమాజ వైతాళికుడు, భారతరత్న బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగా, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్‌లు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవ వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని తెలిపారు. గుండుగొలనులో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ ఉపసర్పంచ్, వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదుండి సూర్యనారాయణరాజు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సూరప్పగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ వెజ్జు బాలాజీ, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఇంజేటి నీలిమ జూనియర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ సీపీ కార్యనిర్వాహక సభ్యుడు తుమ్మగుంట రంగ, ఎంపీటీసీ ఇంజేటి జూనియర్, వార్డు సభ్యుడు గొటికల మురళీ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దెందులూరు: మేదినరావుపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గ్రామ సర్పంచ్ ఎం.దుర్గా కుమారిరాజు, మాజీ సర్పంచ్ సుబ్బారావు



భీమడోలు: వృద్ధులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న డాక్టర్ పి.బాలు



పెదవేగి: ఎంపీపీ తాతా రమ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

వాడవాడలా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో దళిత సంఘాల ప్రతినిధులతో కలిసి మోటార్ సైకిళ్ల ర్యాలీ చేశారు. గ్రామాల్లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దళిత యువకులు, ప్రతినిధులు తీన్‌మార్ డప్పు వాయిద్యాలతో భారీ ప్రదర్శనలు చేశారు.

ఆర్జావారిగూడెంలో..

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆర్జావారిగూడెంలో ప్రముఖ వైద్యులు పిల్లి బాలు ఆర్థిక సాయంతో సోమవారం నిరుపేదలు, వృద్ధులకు 60 మందికి నూతవ వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు పున్నెం గోపి, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

పెదవేగిలో..

పెదవేగి : దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దిక్సూచిగా నిలిచారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత దాదాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం పెదవేగి గ్రామంలోని ఎస్సీ ఏరియాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెదవేగి వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పినకడిమిలో..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పెదవేగి మండలం, పినకడిమి గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ గెద్దం సుజాత, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అందరివాడు అంబేద్కర్

ఉంగుటూరు: సమాజంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందజేసి అందరివాడుగా అంబేద్కర్ నిలిచారని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పీఏసీ సభ్యుడు పుప్పాలవాసుబాబు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా కైకరంలో జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వాసుబాబు పాల్గొన్ని మాట్లాడారు. ఈసందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మరడమంగరావు, ఎంపిపి గంటాశ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు పుప్పాలగోపి, సొసైటీ మాజీ అధ్యక్షుడు యెలిశెట్టిపాపారావు బాబ్జి, పార్టీ నాయకులు గంజి ప్రభాకరరావు, నక్కా శ్రీను ,అంబేద్కర్ కమిటి సభ్యులు శలగాల బాస్కరరావు, ఇందేటి దేవాదనం, కె. సురేష్ నత్తా వేంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనే మనందరి లక్ష్యం కావాలి

గణపవరం: బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు పుప్పాల వాసుబాబు అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా గణపవరం సంతమార్కెట్ వద్ద దళిత సంఘాలు, వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. భారతదేశ చరిత్రలో అంబేద్కర్ చిరస్మరణీయుడని, ఆయన సేవలు భారతజాతి కలకాలం గుర్తుంచుకుంటుందని వాసుబాబు పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అంటూ దళిత యువకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పట్టణ కన్వీనర్ రొంగల శ్రీను, సర్పంచ్ మూర అలంకారం, పార్టీ నాయకులు తెనాలి సునీల్, శెట్టి రాజా, కొండేటి వెంకటరత్నం, అడపా త్రినాథ్, ఉండి అంతర్వేది, మూరా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేద్కర్‌కు నివాళులు: అంబేద్కర్ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీకాలేజీలో అంబేద్కర్ విగ్రహానికి ప్రిన్సిపల్ నిర్మలకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ కె.స్వరూప రాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- మండల యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ నాయకులు హోతాఆంజనేయులు, రత్నరాజు, మద్దాల వెంకటేశ్వరావు, బొడ్డు రమేష్, శర్మ, జాలెం నాని, మూర ఏసు, తదితరులు పాల్గొన్నారు. అర్ధవరంలో కెవిపిఎస్, దళితసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు దత్తాడి సుభాష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి చిన్నం నాగేశ్వరరావు, దళిత నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు

భీమడోలు: భీమడోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు భీమడోలు కోర్టులో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.గీతాంజలి, ప్రధాన కార్యదర్శి ఎస్.గోపాలకృష్ణ, కోర్టు సూపరిండెంటెంట్ రఘు, ఉపాధ్యక్షుడు కరణం మోహన శ్రీనివాస్ పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వాసుబాబు



అర్ధవరంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కెవీపీఎస్, దళితసంఘాల నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ జ్యోతి

వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుల నియామకం



రావిపాటి సత్యశ్రీనివాస్



రామకుర్తి నాగేశ్వరరావు



సంకు సత్యకుమార్



మరడ మంగరావు

ఉంగుటూరు: ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడిగా మరడవెంకట మంగరావు, ఉపాధ్యక్షుడిగా దూసనపూడి లక్ష్మీనారాయణ, ఉసురుమర్తి విజయబాస్కర్, ప్రధాన కార్యదర్శులుగా బాదరాల సుబ్రహ్మణ్యం, గంజి ప్రభాకరరావు, కొండపల్లి శ్రీనివాసరావు, దాసరి సత్యనారాయణ, సెక్రటరీలుగా ఏలేటి సురేష్‌బాబు, మనసాల కోటేశ్వరరావు, సందక సాయి వెంకట రామకృష్ణ, యర్రా శ్రీనివాసరావు, మర్లపాటి వెంకటరత్నం, ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఆకుర్తి కిషోర్‌కుమార్, కురసాల సత్యదేవి దుర్గ, రంది రామకృష్ణ, కొమ్మిన శాంతి, వంకిన భారతి, శనగాల వెంకటలక్ష్మి, వర్రింకల సతీష్‌కుమార్, బొబ్బిలి సతీస్‌కుమార్, తాడిశెట్టి రాజకుమార్, రామిరెడ్డి వెంకటరెడ్డి, నల్ల శివకుమర్, గోడి మాణిక్యాలరావు, గంటాబాబి, దొండపాటి రవికుమార్, మేకల నర్శింహరావు, వర్రింకల శ్రీనివాసరావు, పెనుమాక ఓంకార్, దాసరి శ్రీనివాసరావు, మానుకొండ శ్రీనుబాబులు నియమించారు.

భీమడోలు..

భీమడోలు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా రావిపాటి సత్యశ్రీనివాస్ నియమితులయ్యారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు భీమడోలు మండల నూతన కమిటీని నియమించారు. మండల ఉపాధ్యక్షుడిగా రామకుర్తి నాగేశ్వరరావు, నంద్యాల సుబ్బరాజులు, ప్రధాన కార్యదర్శులుగా పులఖండం మధు, డోకల మురళీ, పెద్దిరెడ్డి నారాయణమూర్తి, భలే నాగలక్ష్మీలు, కార్యదర్శులుగా సకల గోవింద్, సవలం నాని, పెనుమాక లక్ష్మీనారాయణ, నూకల రజని, పంతుల రమేష్‌లు, కార్యనిర్వాహక సభ్యులుగా ఆకుల ప్రసాద్, కాలి రవికుమార్, నున్నా నాగేశ్వరరావు, అల్లు శ్రీను, తాడి వెంకట సుబ్బిరెడ్డి, దాసరి దశకుమార్, పొల్నాటి శ్రీను, కొడుసు గోపి, పాటంశెట్టి అచ్యుతరామయ్య, కూరపాటి రవి, పిచ్చెట్టి నాగు, మేడిశెట్టి వెంకటాచలం, సైదు కరుణాకర్, సిరి శ్రీనివాసరావు, దేవదాసు యుగంధర్, చిన్నం వెంకటేష్, వేములమంద రామరాజు, అన్నేపు రాంబాబు, కోట శంకరరావు, బొబ్బిలి శ్రీనులను నియమించారు.

నిడమర్రులో..

నిడమర్రు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడిగా బువ్వనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సంకు సత్యకుమార్‌ను నియమించారు. ఉపాధ్యక్షురాలిగా మందలపర్రు ఎంపీటీసీ ముదునూరి త్రివేణి, ఉపాధ్యక్షుడిగా పోలిశెట్టి మురళి, ప్రధాన కార్యదర్శులుగా వంజరపు నాగసత్యనారాయణ, ధనుకొండ శ్రీనివాసరావు, బెవర రామ కొండలరావు, పాపోలు సుబ్బారావు, కార్యదర్శులుగా అల్లుమోలు గంగారాం, యుద్దం శేషు, పనస అప్పారావు, సేనాపతి శ్రీనివాసరావు, కార్యనిర్వహక సభ్యులుగా గంటశాల కృష్ణకుమారి, గంధి సాల్మన్‌రాజు, ఇ. కుమార్ బాబు, దారాబత్తుల శిరీష, గొట్టుముక్కల విశ్వనాథరాజు, సరిపల్లి త్యాగరాజు, ఓగిరాల శ్రీరాములు, ఓగిరాల మహేష్, దిబ్బా రాజా రమేష్ తదితరులున్నారు.

గణపవరంలో...

గణపవరం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా దండు రామకృష్ణంరాజు, ఉపాధ్యక్షుడిగా వలూరి సంజీవ్, నూకారపు సుధాకర్, ప్రధాన కార్యదర్శులుగా నిమ్మల అంజిబాబు, పంపన శ్రీనివాస్, కొండేటి వెంకటరత్నం, ఇంజేటి ప్రబాకర్, కార్యదర్శులుగా ఈదర సందీప్‌చౌదరి, విప్పర్తి వెంకట్రావు, బత్తి అరుణ్‌కుమార్, కొత్త పెద్దిరాజు, అల్లూరి రామరాజు, కార్యవర్గ సభ్యులుగా గుర్రం సుబ్బారావు, కొరపాటి నరేష్, బోడపాటి శ్రీను, గడిగుత్తి సుధాకర్, పేరిచర్ల శేఖర్, గూడూరి వెంకటరత్నం, కొలుసు దుర్గాప్రసాద్, ముచ్చర్ల సురేష్, పిల్లా శక్తిరాజు, పిట్టా వెంకటరత్నం, పెనమ సత్యప్రసన్న కుమార్, కొవ్వూరి నాగిరెడ్డి, బోయిన శివకృష్ణ, కుసుమే బెనర్జీ, శింగంపల్లి మోహనరావు, దూలం కృష్ణ, తోట సత్యనారాయణ, గణసల వెంకన్న, కోట నాగేశ్వరరావులు నియమితులయ్యారు.

ప్రారంభమైన ఉపాధి హామీ పనులు



ప్రారంభమైన ఉపాధి హామీ పనులు

భీమడోలు: భీమడోలు పంచాయతీ పరిధిలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకపు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని డ్రెయినేజీ పూడిక తీత పనులు చేపట్టారు. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పదవీ విరమణ కావడంతో ఉపాధి హామీ పనులు ముందుకు సాగక ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు పనులు కల్పించాలని మండల వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్ పలు సార్లు అధికారులకు విన్నవించారు. అయితే 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు ముందుగానే పూర్తి అయ్యాయని అధికారులు చెబుతున్నారు. అయితే అధికారులు స్పందించి ఉపాధి హామీ పనులు చేపట్టారు. దీంతో గ్రామంలోని 500 మంది పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఓగిరాల సురేష్, కొండా శ్రీను, దుర్గా పల్లవి, మద్దాల వెంకట రత్నం, మేట్ ఎం.దాసు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యం



మాట్లాడుతున్న రవీంద్రకుమార్, అగ్నిమాపకాధికారి జి.నాగరాజు

భీమడోలు: అగ్ని ప్రమాదాల పట్ల అవగాహనతోనే నివారణ సాధ్యమని ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్రకుమార్ అన్నారు. భీమడోలులోని విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద సోమవారం జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అగ్ని ప్రమాదాల్లో అసువులు బాసిన అమర వీరులకు అగ్నిమాపక అధికారి జి.నాగరాజు, రవీంద్రకుమార్, సిబ్బంది ఘన నివాళులర్పించారు. కరపత్రాలను మానస ఈఎం స్కూల్ ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాల నివారణ యంత్ర పరికరాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు భీమడోలు అగ్నిమాపకాధికారి జి.నాగరాజు అధ్యక్షత వహించారు. రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజారక్షణలో అలుపెరగని సేవలందిస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రమాదాలకు ఎదురెళ్లి సురక్షితంగా ప్రజలను కాపాడుతున్నారన్నారు. అగ్నిమాపక అధికారి జి.నాగరాజు మాట్లాడుతూ అగ్ని మాపక వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన తర్వాత నష్టపోవడం కన్నా అప్రమత్తతో మెలగాలని కోరారు. తొలుత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బందితో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ అధికారి ఇమ్మానియేల్, అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.